క్లుప్తంగా

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

మిడుతూరు: బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుకాదేవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తలముడిపి గ్రామంలోని జెడ్పీ పాఠశాలలో బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, సమాజంలో బాలికల పట్ల వివక్షత చూపరాదని సూచించారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం సులోచన, అంగన్‌వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

శాతనకోటలో..



బాలింతలకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

నందికొట్కూరు రూరల్: మండల పరిధిలోని శాతనకోట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటేశ్వరమ్మ .. చిన్నారుల తల్లిదండ్రులకు బేటి బచావో బేటీ పడావో గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎమ్ వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



ప్రజలకు నీరు సరఫరా చేస్తున్న సర్పంచ్ రవి

నందికొట్కూరు రూరల్: మండల పరిధిలోని బిజినవేముల గ్రామంలోని కాశీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయం వద్ద సర్పంచ్ రవియాదవ్ తన సొంత నిధులతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

నీటి సమస్య పరిష్కారం

నందికొట్కూరు: పట్టణంలోని 17వ వార్డులో శుక్రవారం మున్సిపల్ అధికారులు బోరుబావి వేయించారు. తాగు నీటి సమస్య పరిష్కారం కావడంతో వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం

ఆత్మకూరు: ఈనెల 18 నుంచి ప్రారంభమవుతున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ జానకీరాం తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో ఏడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

పారిశుధ్య పనులు



జేసీబీ చెత్తను ట్రాక్టర్‌కు నింపుతున్న దృశ్యం

పాములపాడు: మండలంలోని తుమ్మలూరు గ్రామంలో శుక్రవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రధాన రహదారి వెంట చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను తొలగించినట్లు సర్పంచు వరప్రసాద్ తెలిపారు.

హెచ్‌సీఎం లెటర్ల పంపిణీ పూర్తి చేయాలి

పాములపాడు: గ్రామాల్లో ప్రజలకు హెచ్‌సీఎం లెటర్ల పంపిణీని పూర్తి చేయాలని ఎంపీడీఓ సరస్వతి సూచించారు. శుక్రవారం మండలంలోని ఇస్కాల గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సచివాలయ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. వలంటీర్ల ద్వారా ప్రతి ఇంటికి హెచ్‌సీఎం లెటర్లు చేర్చాలన్నారు.

ముచ్చుమర్రి నుంచి కేసీ కాల్వకు నీటి సరఫరా బంద్

జూపాడుబంగ్లా: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కర్నూలు–కడప కాల్వకు నీటి సరఫరా నిలిపివేసినట్లు ఏఈ శశికుమారి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ శ్రీశైలం జలాశయంలో 800 అడుగుల నీటిమట్టం వరకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి కేసీ కాల్వకు నీటిని పంపింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. నిబంధనల మేరకు కేవలం ఐదు టీఎంసీ నీటిని మాత్రమే పంపింగ్ చేసుకోవాల్సి ఉండగా వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటిదాకా కేసీ కాల్వకు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి 8.23టీఎంసీల నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో 811.40 అడుగుల నీటిమట్టం ఉన్నట్లు తెలిపారు. ముచ్చుమర్రి రెండు పంపుల ద్వారా పంపింగ్ చేసిననీటిని హంద్రీనీవాకు మళ్లిస్తున్నట్లు తెలిపారు. కేసీ కాల్వ కింద ఆయకట్టు పంటల కాలపరిమితి ముగిసినందున కేసీ కాల్వకు సాగునీటిని బంద్‌చేసినట్లు తెలిపారు.

వైఎస్సార్ చేయూత మహిళలకు వరం

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దారా సుధీర్



వైఎస్సార్ చేయూత మెగా చెక్‌ను అందుకుంటున్న మండల సమాఖ్య సభ్యులు



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దారా సుధీర్, నాయకులు

పగిడ్యాల: వైఎస్సార్ చేయూత పథకం మహిళలకు వరమని వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దారా సుధీర్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద వైఎస్సార్ చేయూత నాల్గవ విడత మెగా చెక్ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 45 నుంచి 60 ఏళ్ల వయస్సు మహిళలకు ఏటా రూ.18,750 చొప్పున వారి ఖాతాల్లో జమ చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో అమలయ్యే సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సంక్షేమ పథకాల వల్ల పేదల ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్ర జీడీపీ రేటు గణనీయంగా పెరిగిందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉందన్నారు. అనంతరం రూ.4.24 కోట్ల మెగా చెక్‌ను మహిళలకు అందజేశారు. మహిళలతో కలిసి సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కోలాటం ప్రదర్శించిన ముచ్చుమర్రి విద్యార్థుల బృందానికి రూ.5,000 నగదు పారితోషికం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, జెడ్పీటీసీ పుల్యాల దివ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగరాజు, ఈఓఆర్డీ నాగేంద్రయ్య, ఏరియా కో ఆర్డినేటర్ డేగలయ్య, చేయూత జిల్లా మేనేజర్ అడ్డాకుల శ్రీనివాసులు, మండల సమాఖ్య నాయకురాళ్లు విజయమ్మ, నిర్మల, ఎంపీటీసీ పగడం గోపాల్, కో ఆప్షన్ సభ్యులు అస్లాంబాషా, సర్పంచ్‌లు పెరుమాళ్ల శేషన్న, రాజేశ్వరి, నాయకులు భూషిరెడ్డి, పల్లె సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం

జూపాడుబంగ్లా: ఎన్ని పార్టీలు ఏకమైనా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావటం తథ్యమని వైఎస్సార్‌సీపీ నందికొట్కూరు ఇన్‌చార్జ్ దారా సుధీర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పోతులపాడు, చాబోలు, తూడిచెర్ల గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. జగనన్న పాలనలో పొదుపు మహిళలు, రైతులు, కార్మికులు, కాంట్రాక్టు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా అన్నివర్గాల వారికి న్యాయం జరిగిందన్నారు. జగనన్న పాలనలో న్యాయం జరిగిందని భావిస్తే మరోమారు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. చాబోలులో ప్రచారం అనంతరం దారా సుధీర్ పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్‌ను పరిశీలించి, పూర్తి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోచా జగదీశ్వరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ప్రశాంతి, ఎంపీపీ సువర్ణమ్మ, జిల్లా జాయింట్ సెక్రటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, పార్టీ జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ దొడ్డా నాగమణి, నాయకులు గోపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, దొడ్డా సుధాకర్, ఉపసర్పంచ్ చెన్నారెడ్డి, తరుణ్ రెడ్డి, నరసింహయాదవ్, మద్దిలేటిరెడ్డి, దినేష్, హరికృష్ణ, బాలస్వామి, జంగాలసుంకన్న, హేమశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

వెలుగోడు: మండలంలోని రేగడగూడూరు గ్రామానికి చెందిన ఇద్దరికి శుక్రవారం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన నలుగురికి రూ.2.94 లక్షలు మంజూరు కావడంతో బాధితులకు అందజేశామన్నారు.

చట్టాలపై అవగాహన

ఆత్మకూరు: చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వినియోగదారుల రక్షణ మండలి అధ్యక్షుడు బొల్లు ప్రసాద్, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వసుంధరదేవి సూచించారు. వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రపంచ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.

పథకాలు మంజూరు చేయాలి

ఆత్మకూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏసురత్నం, పట్టణ కార్యదర్శి రాంనాయక్ డిమాండ్ చేశారు. స్థానిక ధనుంజయ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశం వారు మాట్లాడారు.

ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



ఉచితంగా మందులు అందజేస్తున్న వైద్యసిబ్బంది

జూపాడుబంగ్లా: మండలంలోని తాటిపాడు గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. డాక్టర్లు 520 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. 30 మందికి కళ్ల అద్దాలకు, 20 మందికి మెరుగైన వైద్యానికి రెఫర్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా జాయింట్ సెక్రటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తోకల కృష్ణారెడ్డి, ఈఓపీఆర్డీ మధు మోహనచక్రవర్తి, సీహెచ్ఓ వహాబ్ తదితరులు పాల్గొన్నారు.

- తాటిపాడులో 15 మంది లబ్ధిదారులకు ఇళ్లస్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను అధికారులతో కలిసి వైఎస్సార్‌సీపీ జిల్లా జాయింట్ సెక్రటరీ కోసిక తిరుమలేశ్వరరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తోకల కృష్ణారెడ్డి పంపిణీ చేశారు.
- నందికొట్కూరు రూరల్: మండల పరిధిలోని నాగటూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. 425 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసినట్లు పీహెచ్‌సీ వైద్యురాలు పూజారాణి తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు శ్వేత, రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి రవీంద్ర పాల్గొన్నారు.
- మిడుతూరు: మండల పరిధిలోని చౌట్కూరు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పలువురికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగావతి, సర్పంచ్ మదార్‌సాహెబ్, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మహానంది: బండిఆత్మకూరులో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ భావన పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు





మసీదుపురంలో ప్రజలతో మాట్లాడుతున్న డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి

- డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి

మహానంది: అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నంద్యాల డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి హెచ్చరించారు. మసీదుపురం, సీతారామాపురం గ్రామాల్లో శుక్రవారం సీఐ శివకుమార్‌రెడ్డి, మహానంది, గోస్పాడు ఎస్ఐలు నాగేంద్రప్రసాద్, నాగార్జునరెడ్డి, బీఎస్ఎఫ్ సిబ్బందితో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సజావుగా సాగేలా అందరూ సహకరించాలన్నారు. ప్రశాంతంగా ఓటు హక్కు నియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.

నందికొట్కూరు: పట్టణంలో సీఐ ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఎస్ఎఫ్ ఎస్ఐ మోహన్‌రామ్, 30 బీఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

మహానంది: బండిఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని చీఫ్ సూపరింటెండెంట్ రామసుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు. అన్ని పరీక్షలకు జనరల్ విభాగంలో 75 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, ఒకేషనల్ విభాగంలో ఏడుగురు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు.

నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం



నూతన పాలకమండలి సభ్యులతో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆలయ సిబ్బంది

కొత్తపల్లి: మండలంలోని దుద్యాల గ్రామంలో వెలసిన వేణుగోపాల స్వామి ఆలయ పాలకమండలి చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం శుక్రవారం ఈఓ కార్తీక్, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ శశికుమార్‌ల ఆధ్వర్యంలో జరిగింది. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా బాలుసాని శ్రీనివాస రెడ్డి, సభ్యులుగా బంగి రాజు, పీ.నాగేంద్రమ్మ, దుద్యాల హరిత, కర్ణాటి ఈశ్వరయ్య, జి.తిరుపతయ్య, ఎస్.బాలసుబ్రమణ్యంలు ప్రమాణస్వీకారం చేశారు. నూతన కమిటీ చైర్మన్‌ను, సభ్యులను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సన్మానించారు.

సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి

- వైఎస్సార్‌సీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ రజాక్



ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్రీశైలంటెంపుల్: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించిన సంక్షేమ పథకాలే మళ్లీ వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయని ఆ పార్టీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ రజాక్ అన్నారు. శుక్రవారం పార్టీ నాయకులు, గృహసారథులు, కన్వీనర్లు, కార్యకర్తలతో శ్రీశైలంలోని 3వ బూత్‌లోని పాతాళగంగ మెట్ల మార్గం, ఆంజనేయస్వామి ఆలయం సమీపంలోని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ముందుగా శ్రీశైలంలోని మైసాసురమర్దిని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి శ్రీశైలానికి చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి ఓటు వేయాలని కోరారు.

కొన్న ప్రతి వస్తువుకూ బిల్లు తీసుకోండి



వినియోగదారుల హక్కులపై వివరిస్తున్న ప్రిన్సిపాల్ బుచ్చయ్య

శ్రీశైలంప్రాజెక్ట్: మార్కెట్లో కొన్న ప్రతి వస్తువుకూ బిల్లు తీసుకోవాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం.బుచ్చయ్య సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం కళాశాలలో వినియోగదారుల హక్కులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వస్తువును కొనుగోలు చేసేటప్పుడు వినియోగదారుడు నాణ్యత, తూకం, రేటు, తయారీ, గడువు తేదీలు చూడాలన్నారు. ఎంత చిన్న వస్తువైనా బిల్లు కచ్చితంగా తీసుకోవాలన్నారు. ఏదైనా మోసం జరిగితే బిల్లు ఆధారంగా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు షాహెదా, మహేశ్వరరెడ్డి, శర్మ పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత

మిడుతూరు: మండల పరిధిలోని కడుమూరు గ్రామానికి చెందిన వడ్డె ఇస్మాయిల్ ఈనెల 13న గుండెపోటుతో మృతిచెందాడు. వైఎస్సార్ బీమా కింద నామిని భార్యకు తక్షణ సాయంగా రూ.10 వేలను సర్పంచ్ జీవరత్నం శుక్రవారం అందజేశారు.

వ్యక్తికి జైలు శిక్ష

మహానంది: మద్యం తాగి న్యూసెన్స్ చేసిన కేసులో మండల కేంద్రం ఎం.తిమ్మాపురానికి చెందిన కొల్లి జానీకి నంద్యాల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వారం రోజులు జైల్ శిక్ష విధించిందని ఎస్ఐ నాగేంద్రప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఇటీవల జానీ మద్యం తాగి న్యూసెన్స్ చేయడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి నిందితుడిని మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా న్యాయమూర్తి రామిరెడ్డిగారి రాంభూపాల్‌రెడ్డి జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

రేపు ఉచిత సంతాన సాఫల్య శిబిరం

వెలుగోడు: పట్టణంలో 2వ వార్డు సచివాలయం పరిధిలోని నూతన రైతు బజారు వద్ద ఆదివారం ఉచిత సంతాన సాఫల్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ స్వప్నశ్రీనాథ్ తెలిపారు. సంతాన లేమి సమస్యలతో బాధపడుతున్న వారు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత ఓపీ నమోదుకు 8317517240 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

వేలంపాట వాయిదా

కొత్తపల్లి: మండల కేంద్రంలోని సంతమార్కెట్, అందులోని రెండు గదులకు నిర్వహించనున్న వేలంపాట వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి చిన్నస్వామి శుక్రవారం తెలిపారు. సంతమార్కెట్ స్థలం, గదులకు గత ఏడాది వేలంపాట నిర్వహించగా రూ.50,600 పలుకగా ఈ ఏడాది పాటదారులు రూ.40వేల కంటే ఎక్కువ పాడకపోవడంతో వాయిదా వేశామన్నారు. అలాగే స్థానిక భారతీయ స్టేట్ బ్యాంకు ఎదురుగా ఉన్న రెండు గదులకు గత ఏడాది వేలంపాట నిర్వహించగా రూ.72 వేలు పలుకగా ఈ ఏడాది పాటదారులు గదులు వర్షాకాలంలో కారుతున్నాయని ముందుకు రాకపోవడంతో వేలంపాట వాయిదా వేసినట్లు తెలిపారు. వీటికి ఈనెల 18న మరోసారి వేలంపాట నిర్వహిస్తామన్నారు.

ఆర్య వైశ్యులకు మేలు చేసింది వైఎస్ఆర్ కుటుంబమే

వెలుగోడు: ఆర్య వైశ్యులకు మేలు చేసింది వైఎస్ఆర్ కుటుంబమేనని వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బళ్లాని వెంకటసత్యనారాయణ అన్నారు. నెరవాటి శిరీషను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించడం పట్ల ఆయన శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శిరీషకు అభినందనలు తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డికి తొలి నుంచీ ఆర్యవైశ్యులంటే ప్రత్యేకమైన అభిమానం చూపేవారని, తాము అడిగిందే తడవుగా నెల్లూరు జిల్లాకు పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాగా పేరు పెట్టారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆర్యవైశ్యుల కల అయిన కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.

ఏప్రిల్ 26న అమ్మవారికి కుంభోత్సవం

శ్రీశైలంటెంపుల్: వచ్చే నెల 26న అమ్మవారికి కుంభోత్సవం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించారు. అనంతరం అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించారు. కార్యక్రమంలో స్వామివారి ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంగమేశ్వరంలో క్యూలైన్ల ఏర్పాటు



కొత్తపల్లి: మండలంలోని సంగమేశ్వరాలయంలో క్యూలైన్లను ఏర్పాటు చేసినట్లు ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామ శర్మ శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం వేసవి సమీపించడంతో ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని, వారికి ఇబ్బందులు తలెత్తకుండా స్టెయిన్‌లెస్ క్యూలైన్లను దాతల సహకారంతో ఏర్పాటు చేయించామన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జగనన్నకు రెండు కళ్లు



పార్టీలో చేరినవారితో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

- శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



దామగట్లలో ప్రజలతో మాట్లాడుతున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నందికొట్కూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తున్నారని శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని దామగట్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా సీఎం జగనన్నకు అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ ఏసురత్నం, శాతనకోట సర్పంచ్ జనార్దన్‌గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ పబ్బతి రవి, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సతీష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సతీష్‌రెడ్డి, అక్తర్‌బాషా పాల్గొన్నారు.

టీడీపీ వర్గీయులు వైఎస్సార్‌సీపీలో చేరిక

పగిడ్యాల: మండల పరిధిలోని నెహ్రూనగర్‌లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు గొల్ల గోపాల్, మాజీ ఎంపీటీసీ పాలూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దాదాపు 150 మంది టీడీపీ వర్గీయులు రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. మాజీ ఎంపీటీసీ బుడగజంగాల బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రంగన్న కుమారుడు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ రామస్వామి కుమారుడు లోకేష్, గొల్ల వెంకటస్వామి, గొల్ల జయన్న, ఈర్లస్వామి, గంగన్న, మల్లయ్య, మంగళి శేఖర్, పల్లె రాముడు, పాల మద్దిలేటి, బోయ సిద్ధయ్య, స్వాములు, మాల శ్రీను, సిద్దేశ్వరం పెద్దస్వామన్న, చిన్నేసు నాగన్న, శిరిగిరి బాబు, అహ్మద్‌బాషా, చేపల మాబాషాతో పాటు మరో 130 మంది పార్టీలో చేరారు. పార్టీ విజయానికి కృషి చేయాలని సిద్ధార్థరెడ్డి వారికి సూచించారు. గ్రామ నాయకులు, మధుకుమార్, మేకల రవి, కురువ చిన్న తిరుపాలు, మల్లయ్య, పెద్ద ఆంజనేయులు, శెట్టిమాస్ మధు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి



ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా భువనేశ్వరరెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న శిల్పా భువనేశ్వరరెడ్డి తదితరులు

ఆత్మకూరు: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ సీనియర్ నాయకులు శిల్పా భువనేశ్వరరెడ్డి కోరారు. పట్టణంలోని 9, 10 వార్డుల్లో ప్రభుత్వ పథకాలపై శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సయ్యద్‌మీర్, సుల్తాన్, అంజాద్‌అలీ, మునీర్‌బాషా, శంషీర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం

వెలుగోడు: పట్టణంలోని కుమ్మరిపేటలో గడ్డివాము దగ్ధమైంది. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు శిల్పా భువనేశ్వర్ రెడ్డి శుక్రవారం బాధిత రైతు బిల్లాలాపురం రంజిత్‌కు రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్‌ఖాన్, తెలుగు రమణ పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి భూమిపూజ

మహానంది: బండిఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామంలోని ఆంజనేయ, నారాయణ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి దేవదాయశాఖ సీజీఎఫ్ నుంచి రూ.1.25 కోట్లు మంజూరు చేసిందని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నాయకుడు శిల్పా భువనేశ్వరరెడ్డి, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ఎండూరి రవణమ్మ తెలిపారు. శుక్రవారం ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, జెడ్పీటీసీ బారెడ్డి రామతులశమ్మ, సర్పంచ్ ఎండూరి సరిత, ఎంపీటీసీ వెంకటమ్మ, దేవస్థానం ఈఓ ఏ.నాగప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మహానంది: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నాయకుడు శిల్పా కార్తీక్‌రెడ్డి శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. నంద్యాలలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహానంది, బండిఆత్మకూరు మండలాలకు చెందిన 41 మంది లబ్ధిదారులకు రూ.26, 17,000 చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మహానంది మండల అధ్యక్షుడు కొమ్మా మహేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బోగోలు శివశంకర నాయు డు, బండిఆత్మకూరు మండల జేసీఎస్ ఇన్‌చార్జ్ ముడిమెల పుల్లారెడ్డి, శింగవరం ఎంపీటీసీ రామ య్య, సర్పంచ్ జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.